# కాంగ్రెస్ నాయకుల మాటలు నమ్మొద్దు



విజేతలకు బహుమతులు అందజేస్తున్న గోగుల రాణాప్రతాప్‌రెడ్డి

## ముగిసిన డివిజన్ స్థాయి క్రికెట్ పోటీలు


నర్సంపేట రూరల్, నవంబర్ 6: నర్సంపేట పట్టణం సర్వాపురంలో 15రోజులుగా నిర్వహిస్తున్న నర్సంపేట డివిజన్ స్థాయి క్రికెట్ పోటీలు సోమవారం ముగిశాయి. విజేతలకు బీఆర్ఎస్ నియోజకవర్గ యూత్ కన్వీనర్ డాక్టర్ గోగుల రాణా ప్రతాప్‌రెడ్డి చేతులమీదుగా బహుమతులు అందించారు. ఆయన మాట్లాడుతూ క్రీడలు స్నేహ భావాన్ని పెంపొందిస్తాయన్నారు. బీఆర్ఎస్ పట్టణ యువజన విభాగం అధ్యక్షుడు రాయిడి దుశ్యంత్‌రెడ్డి, బీఆర్ఎస్ పట్టణ ప్రధాన కార్యదర్శి వేనుముద్దల శ్రీధర్‌రెడ్డి, ముఖ్య నాయకులు అచ్చ దయాకర్, కొంకీస విఘ్నేశ్, మేగు కిరణ్, అక్రం, రాజు, రమేశ్ పాల్గొన్నారు.

## బీఆర్ఎస్ మహిళా కన్వీనర్‌గా గుడిపూడి అరుణ

నర్సంపేట, నవంబర్ 6: బీఆర్ఎస్ పార్టీ నియోజకవర్గ మహిళా విభాగం కన్వీనర్‌గా గుడిపూడి అరుణా రాంచందర్‌రావును నియమించినట్లు ఎమ్మెల్యే పెద్ది సుదర్శన్‌రెడ్డి తెలిపారు. నర్సంపేట పట్టణ మహిళా పట్టణ విభాగం ఇన్‌చార్జిగా దార్ల రమాదేవిని నియమించారు. బీఆర్ఎస్ పార్టీ ఆదేశాల ప్రకారం మహిళా విభాగం కమిటీని ప్రకటించినట్లు పేర్కొన్నారు.

- ఎమ్మెల్యే అభ్యర్థి పెద్ది సుదర్శన్‌రెడ్డి
- కాంగ్రెస్ నుంచి బీఆర్ఎస్‌లో చేరికలు
- 'జయహో పెద్దన్న' పాటల సీడీ ఆవిష్కరణ

నర్సంపేట, నవంబర్ 6: కాంగ్రెస్ పార్టీ నాయకుల మోసపూరిత మాటలు వింటే నష్టపోవాల్సి ఉంటుందని ఎమ్మెల్యే పెద్ది సుదర్శన్‌రెడ్డి అన్నారు. దుగ్గొండి మండలం తిమ్మంపేటకు చెందిన జటబోయిన ప్రభాకర్ కాంగ్రెస్ నుంచి బీఆర్ఎస్‌లో చేరారు. ఆయనకు నర్సంపేటలో పెద్ది గులాబీ కండువా కప్పి ఆహ్వానించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ కాంగ్రెస్ అధికారంలోకి వస్తే రాష్ట్రంలో అంధకారం ఏర్పడుతుందన్నారు. వ్యవసాయానికి మూడు గంటల కరెంటు చాలు అన్న కాంగ్రెస్ నాయకుల మాయమాటలు నమ్మొద్దని కోరారు. రాష్ట్రంలో సీఎం కేసీఆర్ 24 గంటల ఉచిత కరెంటు ఇస్తున్నారని చెప్పారు. రాష్ట్రం సుభిక్షంగా ఉండాలంటే మరోసారి బీఆర్ఎస్‌ను అధికారంలోకి తీసుకురావాలని కోరారు. కాంగ్రెస్ పార్టీకే గ్యారెంటీ, వారంటీ లేదని ఎద్దేవా చేశారు. తెలంగాణ రాష్ట్రం అన్ని రంగాల్లో అభివృద్ధి చెంది నంబర్ వన్‌గా నిలిచిందన్నారు. సర్పంచ్ మోడెం విద్యాసాగర్, మార్కెట్ కమిటీ డైరెక్టర్ తోటకూరి రాజు, అనుమాండ్ల సమ్మిరెడ్డి, కుమారస్వామి పాల్గొన్నారు.



పాటల సీడీని ఆవిష్కరిస్తున్న ఎమ్మెల్యే పెద్ది

## పథకాల అమలు ఘనత సీఎం కేసీఆర్‌దే

రాష్ట్రంలో సంక్షేమ పథకాల అమలు ఘనత సీఎం కేసీఆర్‌దేనని ఎమ్మెల్యే పెద్ది సుదర్శన్‌రెడ్డి అన్నారు. సోమవారం నర్సంపేటలో కల్లెపెల్లి సురేశ్ రూపొందించిన 'జయహో పెద్దన్న' పాటల సీడీని ఎమ్మెల్యే పెద్ది చేతులమీదుగా ఆవిష్కరించారు. ఆయన మాట్లాడుతూ సీఎం కేసీఆర్ నాయకత్వంలో కొట్లాడి తెలంగాణ రాష్ట్రాన్ని తెచ్చుకున్నామని పేర్కొన్నారు. మ్యానిఫెస్టోలోని పథకాలతో పాటు అందులో లేని పథకాలను కూడా అమలు చేశారని తెలిపారు. సీఎం కేసీఆర్ ఎన్నో సంక్షేమ పథకాలను రూపొందించి అమలు చేశారని తెలిపారు. వాటిని క్షేత్రస్థాయిలో అందించేలా చర్యలు తీసుకున్నారని అన్నారు. సీఎం కేసీఆర్ ఆశీస్సులతోనే ఎమ్మెల్యే అయ్యానని, నర్సంపేట నియోజకవర్గ ప్రజల ఆశీర్వాదంతో గెలిచి తన వంతుగా అభివృద్ధి చేశానని తెలిపారు. పెండింగ్‌లో ఉన్న సమస్యలన్నీ పరిష్కరించానని, అభివృద్ధి పనులన్నీ కొనసాగాలంటే మళ్లీ తనను గెలిపించాలని కోరారు. నియోజకవర్గాన్ని రెట్టింపు స్థాయిలో అభివృద్ధి చేస్తానని అన్నారు. నర్సంపేట, నెక్కొండ, దుగ్గొండి, ఖానాపురం, చెన్నారావుపేట మండలాల ఎస్సీ సెల్ అధ్యక్షులు, బీఆర్ఎస్ పార్టీ డివిజన్ యూత్ కన్వీనర్ శానబోయిన రాజ్‌కుమార్, మాజీ కార్పొరేటర్ బోడ డిన్న పాల్గొన్నారు.



నర్సంపేట 1వ వార్డులో గుంటి రజినీ కిషన్, నాగెల్లి వెంకటనారాయణగౌడ్, కౌన్సిలర్ తిరుమల ప్రచారం



నర్సంపేట రూరల్ : నర్సంపేట సర్వాపురంలోని 5వ వార్డు ఇంటింటి ప్రచారంలో మునిగాల వెంకట్‌రెడ్డి



దుగ్గొండి మండలం జీడికల్, చలపర్తి గ్రామాల్లో ప్రచారం చేస్తున్న బీఆర్ఎస్ నాయకులు



చెన్నారావుపేట: మండల కేంద్రంలో ప్రచారం నిర్వహిస్తున్న కంది కృష్ణారెడ్డి

# సేవ చేసే 'పెద్ది'ని గెలిపించాలి

- కరోనా కష్టకాలంలో ఆదుకున్న ఎమ్మెల్యే
- సుదర్శన్‌రెడ్డి తరఫు ప్రచారంలో బీఆర్ఎస్ నాయకులు
- కొనసాగుతున్న ఇంటింటా ప్రచారం

*బీఆర్ఎస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు ప్రచారం ముమ్మరం చేశారు. బీఆర్ఎస్ అభ్యర్థి పెద్ది సుదర్శన్‌రెడ్డి తరఫున నియోజకవర్గ వ్యాప్తంగా కొనసాగిస్తున్నారు. కరోనా కష్టకాలంలో ప్రజలకు సాయం చేసి ఆదుకొని ధైర్యం చెప్పిన పెద్దిని గెలిపించాలని కోరుతున్నారు. రాష్ట్ర ప్రభుత్వం అమలు చేస్తున్న అభివృద్ధి, సంక్షేమ పథకాలతో మ్యానిఫెస్టోలోని అంశాలను వివరిస్తూ ప్రజలను ఓటు అభ్యర్థిస్తున్నారు. కారు గుర్తుకు ఓటు వేసి గెలిపించాలని కోరుతున్నారు.*

నర్సంపేట, నవంబర్ 6: నర్సంపేట పట్టణంలోని అన్ని వార్డుల్లో సోమవారం బీఆర్ఎస్ పార్టీ శ్రేణులు విస్తృతంగా ప్రచారం చేశారు. ఈ సందర్భంగా మున్సిపల్ చైర్‌పర్సన్ గుంటి రజినీ కిషన్, బీఆర్ఎస్ పట్టణ అధ్యక్షుడు నాగెల్లి వెంకటనారాయణగౌడ్ మాట్లాడారు. కరోనా కష్టకాలంలో ప్రజలకు ఎమ్మెల్యే పెద్ది సుదర్శన్‌రెడ్డి పండ్లు, నిత్యావసర వస్తువులు అందించారని, ప్రత్యేక క్యాంపులు ఏర్పాటు చేసి, వైద్యులతో మందులు ఇప్పించారని తెలిపారు. ఆస్పత్రిలో సొంత నిధులతో ఆక్సిజన్ సిలిండర్లు కొనుగోలు చేసి ఆదుకున్నారని పేర్కొన్నారు. సేవాగుణం గల నాయకుడిని మళ్లీ ఎమ్మెల్యేగా గెలిపించాలని, నియోజకవర్గం రెట్టింపు స్థాయిలో అభివృద్ధి చెందుతుందని, ఇప్పుడున్న అభివృద్ధి పనులన్నీ పూర్తవుతాయని చెప్పారు. నల్లా మనోహర్‌రెడ్డి, డాక్టర్ లెక్కల విద్యాసాగర్‌రెడ్డి, కౌన్సిలర్లు దేవోజు తిరుమల, జుర్రు రాజు, నాగిశెట్టి పద్మ, రజిత, రావుల సతీశ్, నాగెల్లి శివరాం పాల్గొన్నారు.

### సర్వాపురం, ద్వారకపేటలో..


నర్సంపేట రూరల్: పట్టణంలోని సర్వాపురం 5వ వార్డులో మున్సిపల్ వైస్ చైర్మన్ మునిగాల వెంకట్‌రెడ్డి ఆధ్వర్యంలో ఇంటింటా ప్రచారం నిర్వహించారు. బీఆర్ఎస్ పట్టణ ప్రధాన కార్యదర్శి వేనుముద్దల శ్రీధర్‌రెడ్డి, పట్టణ ప్రచార కార్యదర్శి మండల శ్రీనివాస్, వార్డు కమిటీ అధ్యక్షుడు ఎర్రబెల్లి సదయ్య, మాజీ సర్పంచ్ గడ్డం శ్రీనివాస్, పోతిరెడ్డి నర్సింహారెడ్డి, కొప్పు భాస్కర్, గంట లక్ష్మారెడ్డి, బీరెల్లి సుధాకర్‌రెడ్డి, మిల్క్యూరి రత్నాకర్‌రెడ్డి, దుబ్బాక నర్సింహారెడ్డి, కూచన రాజు, అడ్వకేట్ పుట్టపాక రవి, జెట్టి రాజేందర్, ఎర్రబెల్లి పైడి, శ్రీనివాస్, వెంకన్న, రాజు, సది, స్వామి, కిషన్ ఉన్నారు. ద్వారకపేట 6వ, 7వ వార్డుల్లో కౌన్సిలర్లు రామసహాయం శ్రీదేవి, మినుముల రాజు ఆధ్వర్యంలో ప్రచారం నిర్వహించారు. రామసహాయం సుధాకర్‌రెడ్డి, క్లస్టర్ ఇన్‌చార్జి రాయిడి రవీందర్‌రెడ్డి ఉన్నారు. గురిజాలలో సర్పంచ్ గొడిశాల మమత, ఉప సర్పంచ్ మంచిక హరీశ్, బీఆర్ఎస్ పార్టీ గ్రామ అధ్యక్షుడు చిన్నపెల్లి నర్సింగం విస్తృత ప్రచారం చేశారు. ముత్తోజిపేటలో బీఆర్ఎస్ గ్రామ కమిటీ సమావేశంలో పార్టీ మండల ప్రధాన కార్యదర్శి ఈర్ల నర్సింహరాములు, పీఏసీఎస్ చైర్మన్ మురాల మోహన్‌రెడ్డి, ఆర్ఎస్ఎస్ మండల కన్వీనర్ మోతె జయపాల్‌రెడ్డి, క్లస్టర్ ఇన్‌చార్జి తాళ్లపెల్లి రాంప్రసాద్ మాట్లాడారు. కాగా, ఎమ్మెల్యే పెద్ది గెలుపు కోరుతూ మాదన్నపేట పెద్దచెరువు కట్టపై ఉన్న శివాలయంలో సోమవారం ఎస్సీ సెల్ అధ్యక్షుడు కొమ్ముల కర్ణాకర్, మార్కెట్ మాజీ డైరెక్టర్ మంద ప్రకాశ్‌బాబు ఆధ్వర్యంలో ప్రత్యేక పూజలు చేశారు. ఎస్సీ సెల్ పట్టణ ఉపాధ్యక్షులు వేల్పుల శ్రీనివాస్, కొమ్ముల నాగరాజు, పట్టణ ప్రచార కార్యదర్శి నల్లా రవీందర్, చిలువేరు సాంబయ్య, తాళ్ల రాంచందర్, పులిగిల్ల రవి, పావునూరి రవి, గన్నారపు శ్రీను ఉన్నారు.



నర్సంపేట రూరల్ : ద్వారకపేట 6వ వార్డులో ప్రచారం నిర్వహిస్తున్న కౌన్సిలర్ శ్రీదేవి, బీఆర్ఎస్ నాయకులు

### దుగ్గొండిలో..

నర్సంపేట: దుగ్గొండి మండలంలోని గ్రామాల్లో బీఆర్ఎస్ శ్రేణులు ఇంటింటా ప్రచారం చేశారు. ఎమ్మెల్యే పెద్ది సుదర్శన్‌రెడ్డిని గెలిపించాలని కోరుతూ ఇంటింటికి వెళ్లి ప్రచారం చేశారు. జడ్పీ వైస్ చైర్మన్ ఆకుల శ్రీనివాస్, ఎంపీపీ కాట్ల కోమల భద్రయ్య, పార్టీ అధ్యక్షుడు, క్లస్టర్ ఇన్‌చార్జి, సర్పంచ్, వార్డు మెంబర్లు, సొసైటీ డైరెక్టర్, మాజీ సర్పంచ్ పాల్గొన్నారు.



నెక్కొండ: నెక్కొండ ఇంటింటా ప్రచారంలో మారం రాము, కొమ్ము రమేశ్‌యాదవ్



పాకాల రోడ్డులో ఎమ్మెల్యేపెద్దిని గెలిపించాలని బీఆర్ఎస్ శ్రేణుల విస్తృత ప్రచారం

### చెన్నారావుపేటలో..

చెన్నారావుపేట: మండలంలోని బోడమాణిక్యం తండాలో ఇన్‌చార్జి బాల్నె వెంకన్న, పాపయ్యపేటలో డివిజన్ యూత్ అధ్యక్షుడు శానబోయిన రాజ్‌కుమార్, మండల యూత్ కన్వీనర్ కృష్ణచైతన్య, అమినాబాద్, కోనాపురం గ్రామాల్లో ఇన్‌చార్జిలు ఇంటింటా ప్రచారం నిర్వహించారు. మండల కేంద్రంలో మండల కన్వీనర్ కంది కృష్ణారెడ్డి ఆధ్వర్యంలో ప్రచారం చేశారు. జడ్పీటీసీ పత్తినాయక్, జడ్పీ కో ఆప్షన్ సభ్యుడు రఫీ, ఆర్‌బీఎస్ మండల కన్వీనర్ బుర్రి తిరుపతి, జిల్లా డైరెక్టర్ తూటి శ్రీనివాస్, క్లస్టర్ బాధ్యులు వీరారెడ్డి, మాజీ ఎంపీపీ జక్క అశోక్, మాజీ జడ్పీటీసీ రాంరెడ్డి, బద్దూనాయక్, సర్పంచ్ కుండె మల్లయ్య, సొసైటీ చైర్మన్ మురహరి రవి, మార్కెట్ కమిటీ డైరెక్టర్ మాదాసి కుమారస్వామి, పార్టీ గ్రామ అధ్యక్షులు సాంబయ్య, బుర్ర సుదర్శన్‌గౌడ్, కడారి సాయిలు పాల్గొన్నారు.

### నెక్కొండలో..

నెక్కొండ: మండల కేంద్రంలో నెక్కొండ సొసైటీ చైర్మన్ మారం రాము, బీఆర్ఎస్ మండల అధికార ప్రతినిధి కొమ్ము రమేశ్‌యాదవ్ పార్టీ కార్యకర్తలతో కలిసి ఇంటింటా ప్రచారం నిర్వహించారు. ఎమ్మెల్యే పెద్ది హయాంలో మండలం అభివృద్ధి చెందిందని వారు తెలిపారు. బీఆర్ఎస్ పట్టణ అధ్యక్షుడు కొనిజేటి భిక్షపతి, ఉప సర్పంచ్ దేవనబోయిన వీరభద్రయ్య, మండల నాయకులు కొమ్మారెడ్డి రవీందర్‌రెడ్డి, కారింగుల సురేశ్ పాల్గొన్నారు.